RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం25 సెప్టెంబర్2024

Digital Edition

# కేటీఆర్ పై సొంత పార్టీ నేత సంచలన వ్యాఖ్యలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సొంత పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. అమృత్ టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి, కేటీఆర్ ల మధ్య మాటల యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే.దీనిపై స్పందించిన బీఆర్ఎస్ నేత, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమృత్ టెండర్లపై అనవసరంగా వివాదం చేస్తున్నారని, అసలు రేవంత్ రెడ్డికి టెండర్లకు ఎలాంటి లింకు లేదని వ్యాఖ్యానించారు. అంతేగాక సీఎం రేవంత్ రెడ్డికి సుజన్ రెడ్డి సొంత బావమరిది కాదని, ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయ పలుకుబడులతో టెండర్లు దక్కించుకోలేదని స్పష్టం చేశారు, అలాగే ఆన్ లైన్ టెండర్ల ద్వారా రూల్స్ ప్రకారమే సుజన్ రెడ్డి టెంటర్లు దక్కించుకున్నాడని, ఈ అంశంపై అవసరమైతే మీడియా ముందుకు రావడానికి కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతగా ఉన్న ఆయన సొంత పార్టీ నేతపైనే కామెంట్లు చేశారు. టెండర్లపై కేటీఆర్ కామెంట్లు కరెక్ట్ కాదని, అమృత్ టెండర్లపై ఆయనకు సరైన సమాచారం లేదని అన్నారు. అంతేగాక ఎవరో ఇచ్చిన తప్పుడు సమాచారంతో కేటీఆర్ మాట్లాడారని, ఆయన్ను ఎవరో మిస్ గైడ్ చేశారని తెలిపారు. ఇక అంశంపై త్వరలోనే కేటీఆర్ ను కలిసి చర్చిస్తానని, అలాగే తాను బీఆర్ఎస్ లోనే కొనసాగుతానని, పార్టీ మారే ఆలోచనలు లేవని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాగా అమృత్ టెండర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత బావమరిది సుజన్ రెడ్డికి కట్టబెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని వ్యాఖ్యలు చేశారు. దీనిపై మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. సుజన్ రెడ్డి రేవంత్ రెడ్డికి బావమరిది కాదని, కానీ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు అల్లుడేనని కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు.

# లడ్డూ, పులిహోర నాణ్యతపైనా ఫోకస్

**మన సాక్షి గొంతుక డెస్క్**

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంతో యాదాద్రి ఆలయ అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిని హైదరాబాద్ లోని ఓ ల్యాబ్ కు పంపారు. మదర్ డెయిరీ ఈ నెయ్యి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. గుడిలో అమ్మే లడ్డూ, పులిహోర నాణ్యతపైనా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. మరోవైపు అన్ని ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.



# సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండి!”

**మన సాక్షి గొంతుక డెస్క్**



కూల్చివేతలను ఎలా అడ్డుకున్నారు చిన్నారి పుస్తకాలు తెచ్చుకుంటానన్న ఆగలేదు చెప్పులు దుకాణం తాక వద్దన్న వినలేదు 72 గంటల క్రితం కొన్న ఇల్లు మటాష్ చేశారు మీకు మాత్రం నెల గడువు.. ఆ పై స్టే హా... సమాధానం చెప్పండి నిలదీసిన కెటిఆర్ .ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనేమో అంటూ సీఎం రేవంత్ సోదరుడు అనుముల తిరుపతి రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ సోదరుడి బుల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పాలన్నారు. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో మాత్రం నోరు మెదపలేదని విమర్శించారు.ఎల్కేజీ చదివే చిన్నారికి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదని, వారం ముందు గృహప్రవేశం చేసిన ఇల్లు.. అన్ని కాగితాలున్నా పేక మేడలా కూల్చివేశారన్నారు. కానీ మీకు మాత్రం ఏకంగా 30 రోజుల సమయం ఇచ్చిందని చెప్పారు. ఈలోగా మీరు కోర్టులో స్టే సంపాదించుకున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు.“అనుముల తిరుపతి రెడ్డి గారు!చదివే వేదశ్రీ కి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు! 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది! 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది! వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా.. పేక మేడల కూల్చివేయబడింది! తిరుపతి రెడ్డి గారు, క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు!వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది! కోర్టులో స్టే సంపాదించుకున్నారు: ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనామో! మీ సోదరుది బల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండి!” అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# చంద్రబాబుపై కేటీఆర్ ప్రశంసలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఇచ్చిన మాట నిలుపుకున్నారంటూ అభినందనలు వారంలోనే పెన్షన్ పెంచి వృద్ధులకు అసరాగా నిలిచారు ఇక్కడ రేవంత్ మాత్రం మాట తప్పారు రైతు బంధు, రైతు బరోసాకే కాదు సిఎం కుర్చికే భరోసా లేదుబిఆర్ఎస్ కు ఓటేశారనే కక్షతోనే హైదరాబాద్ లో కూల్చివేతలు.హైదరాబాద్ %-% ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. పెన్షన్ పెంపుపై ఏపీ సీఎం మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్ చేశారు. .ఖ్యమంత్రి అయిన వారంలోనే ఏపీలో వృద్ధులకు చంద్రబాబు పెన్షన్ పెంచారని అన్నారు. ఇది అభినందనీయమని అన్నారు.. తెలంగాణలో మాత్రం పెన్షన్ల పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. తెలంగాణలో చిట్టినాయుడు సోదరుల కంపెనీ నడుస్తుందన్నారు. రైతు బంధు, భరోసా కాదు..సీఎం కుర్చి కే భరోసా లేదన్నారు. హైదరాబాద్ లో బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలిచినామన్నారు. అందుకే రేవంత్ రెడ్డి నగర ప్రజల పై కక్ష కట్టారన్నారు. పేదల ఇండ్లు కూలగొడుతున్నార మండిపడ్డారు.

# ఏపీలో కొత్త వైన్ షాపుల కు నోటిఫికేషన్

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఏపీలో కొత్త వైన్ షాపుల నోటిఫికేషన్ కు సమయం ఆసన్నమవుతోంది. నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. మరో రెండు %-% మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. వైన్ షాపులను ప్రభుత్వమే నిర్వహించేలా గత వైసీపీ ప్రభుత్వం చట్టం చేసిన సంగతి తెలిసిందే.ఆ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ను రాష్ట్ర గవర్నర్ వద్దకు ప్రభుత్వం పంపనుంది. దీనికి రేపే గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మొత్తం 3,736 షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

# కేతిరెడ్డిపై కేసు నమోదు..

**మన సాక్షి గొంతుక డెస్క్**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత, శ్రీసత్యసాయి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై కేసు నమోదైంది. తనపై కేతిరెడ్డి, ఆయన అనుచరులు హత్యాయత్నం చేశారని బీజేపీ కార్యకర్త ప్రతాప్రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేతిరెడ్డిపైన, ఆయన అనుచరులపైన కేసు నమోదు చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత, శ్రీసత్యసాయి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై కేసు నమోదైంది. తనపై కేతిరెడ్డి, ఆయన అనుచరులు హత్యాయత్నం చేశారని బీజేపీ కార్యకర్త ప్రతాప్రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేతిరెడ్డిపైన, ఆయన అనుచరులపైన కేసు నమోదు చేశారు.ఇటీవల ధర్మవరం సబ్ జైలు దగ్గర జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు బీజేపీ కార్యకర్త ఫిర్యాదు మేరకు కేతిరెడ్డితోపాటు ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అంతేగాక ఆయనకు నోటీసులు జారీచేశారు. కాగా, ఇటీవల వైసీపీ రిమాండ్ ఖైదీలను పరామర్శించేందుకు ధర్మవరం సబ్ జైలుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని కూటమి నేతలు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా కేతిరెడ్డి కారుపైకి ఎక్కేందుకు ఓ కార్యకర్త ప్రయత్నించాడు. అయినా కారును ఆపకుండా వేగంగా దూసుకెళ్లడంతో ఆ కార్యకర్త కిందపడ్డాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ ఘటనపై ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ మండిపడ్డారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై ఘాటు విమర్శలు చేశారు. జైలు వెళ్లే ఆలోచన ఉంటే కేతిరెడ్డికి త్వరలో ఆ పని చేసి చూపిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇవాళ కేతిరెడ్డిపై కేసు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనంలో అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా సుప్రజా సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్



సెప్టెంబర్ 24 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని జెఏఎస్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ పరిధి నాగోల్ లో ఉన్న సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది,ఈ సందర్భంగా సుప్రజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలల్లో నివసించే ప్రజలకు గ్రామీణ వైద్యులు సంజీవిని తో సమానమని అన్నారు,ఏ చిన్న ఆపద వచ్చిన ముందుగా వచ్చేది మీరే ప్రథమ చికిత్స అందించేది కూడా మీరే అని అన్నారు,ప్రతి గ్రామీణ వైద్య సోదరునికి సుప్రజ హాస్పిటల్ అండగా ఉంటుందని మీకు ఎలాంటి సందేహాలు ఉన్న మా సుప్రజ హాస్పిటల్ వైద్యులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకోవొచ్చు అని అన్నారు,కరోన కష్ట కాలంలో కూడా మీరు భయపడకుండా మిమ్ములను నమ్ముకున్న గ్రామ ప్రజలకు వైద్యం అందించిన మీ ధైర్యాన్ని అభినందిస్తున్న అని అన్నారు,సుప్రజ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సుశ్రుత గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల గౌరవ అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్, సుశ్రుత గ్రామీణ వైద్యులు అంజిరెడ్డి,ఉపేందర్,రవి కిరణ్,ఎల్లారెడ్డి,మచ్చగిరి, శ్రీనివాస్,అచ్చయ్య,దేవదాస్, నరేందర్,శ్యామ్ బాబు, నర్సింహ,లక్ష్మణ్,మధు,రాజ్ కుమార్,స్వామి,రాజు నాగరాజు,చందు,నరహరి,శ్రవణ్ కుమార్,సుప్రజ హాస్పిటల్ అసిస్టెంట్ మేనేజర్లు లోడి కుమార స్వామి, వడ్లకొండ నరేష్,సుప్రజ హాస్పిటల్ మేనేజర్ గాదెబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు .

# స్వార్థం కోసమే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు

## నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ శ్రీ జంగిటీ నరేష్ కుమార్



**మన సాక్షి గొంతుక/బచ్చన్నపేట మండలం**

గత కొన్ని రోజులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో వారి పెత్తనం కోసం పని కట్టుకొని అపర భగీరథుడు, ప్రజా సేవకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు .ఇది ముమ్మాటికి అవాస్తవం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం, అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డి కి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారు, ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు, వీరి యొక్క స్వార్థ రాజకీయాలు ఎక్కువ రోజులు నిలువని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు .మరియు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల, జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డి ని విమర్శించడం పనికిమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

# నిజాయితీగా ప్రజలకు “సేవలందించాలి”


## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):
వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించబడిన 19మంది నూతన ట్రైన్ ఎస్సైలు మంగళవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న సబ్ ఇన్స్పెక్టర్లను సీపి అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే ఉంటుందని, అలాంటి పోలీసు ఉద్యోగాల్లో చేరినందుకు ప్రతీ ఒక్కరూ.. గర్వపడాలని ప్రజలకు సేవలందిస్తూ.. పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# నూతన టిపిసిసి అధ్యక్షుడికి “ఘన సన్మానం”



**వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):**
హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో మంగళవారం



కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వరంగల్ నగరానికి చెందిన 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను శ్యామ్ టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జన్ను శ్యామ్ మాట్లాడుతూ.. నూతనంగా టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పేదలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు సమయస్ఫూర్తిగా అందేలా నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కృషి చేయాలని జన్ను శ్యామ్ నూతన అధ్యక్షుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా జన్ను శ్యామ్ తో వరంగల్ సిటీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ ముగింపు మహోత్సవం.

## అమ్మకంటే కమ్మనిది అంగన్వాడి కేంద్రం.



**మన సాక్షి ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోషణ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీసీఈవో సరిత హాజరై, మాట్లాడుతూ, మండల కేంద్రంలో ముగింపు కార్యక్రమానికి పురస్కరించుకొని శ్రీ శక్తి భవనంలో మహిళలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి



సూపర్వైజర్ మనోహర ఆధ్వర్యంలో నిర్వహించి జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ ,ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది అంగన్వాడీలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను తల్లి కంటే ప్రేమగా చూసుకునేది అంగన్వాడీ టీచర్ అన్నారు, ఇంట్లో దొరకని పౌష్టికాహారం, అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్నారు అని, ప్రతి తల్లిదండ్రులు విధిగా మూడేళ్లలోపు పిల్లల్నిఅంగన్వాడీ కేంద్రానికి పంపించి మంచి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు ,అంగన్వాడీ టీచర్స్ విధులు సక్రమంగా నిర్వహించడాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో మహిళలకు 30 మంది కి పైగా టిఆర్ఎస్ నేత కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి చీరలు అందించారు ఈ కార్యక్రమంలో సిపిడిఓ రమాదేవి, డాక్టర్ రమ్య, ఆర్ఐ శ్రీనివాసరావు, డాక్టర్ సృజన ,అంగన్వాడి టీచర్లు ఘనపురం కవిత , సుంకోజు రజిత, పస్తం లక్ష్మి ,బొడిగం వనిజ, బాలమణి ,జ్యోతి ,విజయలక్ష్మి, కౌసల్య, రజిని ,భాగ్యలక్ష్మి అంజుమ్, సంతోష ,ఉషారాణి, కమల, రాములమ్మ, సీసీలు విజయలక్ష్మి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# జలమే జీవనాధారం నీరు లేనిదే సమస్త “జీవకోటికి మనుగడ లేదు”




వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):సికేఎం గవర్నమెంట్ కళాశాలలో పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఆదేశాల మేరకు కళాశాల ఎన్సిసి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని నదుల యొక్క ఆవశ్యకతను నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్చి కళాశాల ప్రాంగణం నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నీటి యొక్క ప్రాముఖ్యత పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జలమే జీవనాధారం అని నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడ లేదు ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచినీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నామని అవసరానికి మించి నీటిని వాడుతూ.. వృధా చేస్తున్నామని దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయి అనడంలో ఆశ్చర్యం ఏమీ లేదంటే అతిశయక్తి కాదేమో అని చెప్పడం జరిగింది. ఈ పరిస్థితి భవిష్యత్తులో రాకుండా మనకున్న నది వనరులను కలుషితం కాకుండా వాటిని పరిరక్షించుకోవాలంటే ప్రతీ సగటు మనిషి పూనుకొని మానవజాతి మనగడకే కాకుండా అన్ని జీవజాతులకు అతి ప్రాముఖ్యమైనటువంటి నదీ వనరులను వృధా కాకుండా, కలుషితం కాకుండా చూడాలని చెప్పడం జరిగింది. నదులలోని నీటిలో చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ముఖ్యంగా ప్లాస్టిక్ వాటర్ బాటిల్, ఫ్యాక్టరీల నుండి వచ్చే రసాయనాలను, మరియు వివిధ జంతు కళేబరాలను మంచినీటి వనరులైనటువంటి నదులలో వేయకుండా ఈ అవగాహన కార్యక్రమాన్ని సీకేఎం కళాశాల ఎన్సిసి విద్యార్థులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, డాక్టర్ స్రవంతి, హరిబాబు, ప్రకాశం, సూపర్ ఇండెంట్ శ్రీనివాస్, కళాశాల ఎన్సిసి విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కార్ విడుదల

## -ముఖ్యఅతిథిగా హాజరైన గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్




వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):
గ్రేటర్ వరంగల్ పరిధి 47వ డివిజన్ వరంగల్ ఆటోనగర్ లో ఉన్న గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ లో కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కారును గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్ మంగళవారం మార్కెట్ లోకి విడిదల చేసారు. ఈ సందర్భంగా ఎండి కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ వెహికల్ 1 లో అపెక్స్ లోగో రియర్ ఎంబ్లామ్ 2 బ్లాక్ సిల్వర్ ఫ్రంట్ రియర్ సైడ్ స్పాయిలర్స్ 3 డ్యూయల్ టోన్ ఐవరీ అండ్ బ్లాక్ ఇంటీరియర్స్ 4 అపెక్స్ ఎడిషన్ సిగ్నేచర్ సీట్ కేవర్స్ 5 ఏడు రంగులతో%వవ% కారు ధర ఎక్స్ షోరూమ్ 12.71 లక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వివేక్ జిఎం సారంగ్ మేనేజర్ పరమేష్ రాకేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# తేలుకుంట్ల జగన్ కు నివాళులర్పించిన గాలి రవికుమార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**

గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చాణక్య తండ్రి తేలుకుంట్ల జగన్ ఇష్ట బంతి కార్యక్రమం మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలో వారి కుమారులు మహేందర్,చాణక్య ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై తేలుకుంట్ల జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ టూ టౌన్ సీ ఐ పాషా, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,జాల యాదయ్య,రావుల శ్రీనివాస్ గౌడ్,తేలుకుంట్ల జగన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు పోరాటాలే మార్గం

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపు**




**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

కార్మికులు తమ హక్కులను సాధించుకోవడానికి ఏకైక మార్గం పోరాటాలే అని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారునేడు శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హెూటల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎన్నో కార్మిక హక్కులను నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాసిందని వాటిని తిరిగి పొందడానికి కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు44కార్మిక చట్టాలను మార్చి కోడ్ లను తీసుకొచ్చి సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు ఎత్తివేసి కార్మిక బ్రతుకులను కార్పొరేట్ సంస్థల కాళ్ళ దగ్గర పెట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారానే ఎదుర్కోవాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారుఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు నేటి సమాజానికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆయన విమర్శించారుకార్మిక వర్గం పోరాటం ద్వారానే తమ హక్కులను కాపాడుకోవడం జరుగుతుందని దానికి ఈ సమావేశాలు ఒక వేదిక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సీతారామయ్య రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ పావని సింగ్ నర్సింగ్ రావు పల్లా దేవేందర్ రెడ్డి ఓరుగంటి యాదయ్యఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా నాయకులు దత్తు నాయక్ కే చందు యాదవ్ వనంపల్లి జైపాల్ రెడ్డి వడ్ల సత్యనారాయణ ఎస్ మల్లేష్ హరి సింగ్ నాయక్ సామిడి శేఖర్ రెడ్డి టి నరసింహారెడ్డి వెంకన్న రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన "కేతిరి"



వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నయ్య నన్నపునేని రవికుమార్ శనివారం మరణించగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ నివాసానికి చేరుకొని అతనిని తన కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుడు వరంగల్ జిల్లా కేతిరి రాజశేఖర్, 20, 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్, జూపాక అనిల్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# లాభాలకు ఏఐటీయూసీ వ్యతిరేకం కాదు

**కార్మికుల కొనుగోలు శక్తి పెంచకుండా ఆర్థిక పురోగతి సాధించలేం**

## మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**




ఏఐటీయూసీ కార్మిక సంఘంగా పెట్టుబడిదారీ లాభాలను వ్యతిరేకించడం లేదని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అంటే కార్మికుల కొనుగోలు శక్తి పెంచాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రభుత్వాలను కోరారుఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలనేపథ్యంలో తుక్కుగూడ లో ఈరోజు దత్తనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ మన ఆర్థిక లాభాల కోసమా ప్రజల కోసమా అనే అంశంపై జరిగిన సెమినారులో ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రసంగించారుభారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి శక్తులకు ఆదాయాన్ని పెంచాలని అది కాకుండా ఉత్పత్తులను పెంచడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించలేము అని ప్రజల దగ్గర కార్మికుల దగ్గర కొనుగోలు శక్తి లేకపోతే పారిశ్రామిక ఉత్పత్తులను ఎవరు కొనుక్కోవాలని ఆయన అన్నారు ఏఐటీయూసీ ప్రారంభించిన నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆర్థిక పోరాటాలు వర్గ పోరాటాలు నిర్వహిస్తున్నదని కానీ ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెట్టి పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధంగా తమ యొక్క ఆర్థిక విధానాలను మార్చుకుంటున్నాయని ఆయన విమర్శించారుప్రభుత్వాల ఆర్థిక విధానాలలో మార్పు రాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత మాత్రం అభివృద్ధి కాలేదని ఆయన తెలిపారు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలు పేదలకు కష్టజీవులకు కార్మికులకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని ఆయన అన్నారునరేంద్ర మోడీ తీసుకొచ్చిన కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలు భారతదేశ ఆర్థిక విధానానికి కూడా గుడ్డలు పెట్టి లాంటివని ఆయన అన్నారు కార్పొరేట్లకు మాత్రమే ఉపయోగపడే చట్టాలను తేవడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుందని ఆయన అన్నారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఈ సెమినార్ కార్యక్రమం జరిగిందిఈ సెమినారులో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాసన ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రత్నాకర్ రావు ప్రేమ పావని పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి వడ్ల సత్యనారాయణ కే చంద్ర యాదవ్ సామెడి శేఖర్ రెడ్డి హరి సింగ్ నాయక్ ఎస్ మల్లేష్ టి నరసింహారెడ్డి వెంకన్న ఎం శ్రీను రంగారెడ్డి దేవేందర్ గౌడ్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ప్రముఖులతో

# సమావేశమైన "ఎంపీ రవిచంద్ర"

**-బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు. పలు సూచనలు చేశారు.**



వరంగల్, సెప్టెంబర్ 24 (మన సాక్షి గొంతుక):

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీ రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రతమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న, వీ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు. బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు. పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్, శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి, కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్, ఆలకుంట హరి, వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో త్వరలో సమగ్ర రిపోర్టు ప్రభుత్వానికి అందజేస్తాం**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మిడాల మురళి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రామాయంపేట (మెదక్ ):**

రాష్ట్రంలో అనేక చెరువులు, కుంటలు,ప్రభుత్వ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టడం అభినందనీయమని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మిడాల మురళి అన్నారు.రాష్ట్రంలోని చెరువులు, కుంటలు,నాళాలు,ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, వారి ఆస్తులపై విచారణ జరిపి అక్రమాస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో సమగ్ర రిపోర్టు అందజేస్తామని బొమ్మిడాల మురళి అన్నారు.అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరు అభినందించాలని,ప్రభుత్వ ఆస్తులను,ప్రజల ఆస్తులను రక్షించాలని రాష్ట్ర ప్రజలకు సూచించారు.

# జాతీయ రహదారుల అభివృద్ధి అత్యంత కీలకం...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:**



అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర అత్యంత కీలకమని మెరుగైన రవాణా వ్యవస్థ కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హైదరాబాద్ లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ ని కలిసి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు.ఈ సందర్భంగా రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ కు పలు సమస్యలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.అందులో నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం జాతీయ రహదారి లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్,స్టేషన్ ఘనపూర్,చిన్న పెండ్యాల,కరుణపురం వరకు సర్వీస్ రోడ్డును పొడగించాలని కోరారు.ఆయా గ్రామాలకు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,చిన్న పెండ్యాల గ్రామ పరిధిలో సెంట్రల్ లైటింగ్ లేనందున ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని,కావున సర్వీస్ రోడ్డు పొడగింపుతో పాటు ఆయా గ్రామాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దీని వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదలను తగ్గించడానికి వీలు కలుగుతుందని అన్నారు.అలాగే ఎన్.హెచ్-563లో భాగంగా వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు.ఎన్.హెచ్ -563 జగిత్యాల నుండి కరీంనగర్ నుండి వరంగల్ నుండి ఖమ్మం వరకు విస్తరించి ఉందని అందులో జగిత్యాల నుండి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వరంగల్ నుండి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని కాని రెండు లైన్ల రహదారిగానే ఉందని అన్నారు.వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉందని,పారిశ్రామిక,వాణిజ్య వాహనాలు మరియు సరుకుల రవాణా పెరిగి పోయిందని వివరించారు.ప్రయాణికుల భద్రత మరియు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్.హెచ్ -563లో వరంగల్ నుండి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.అలాగే ఎన్.హెచ్-353 లో సి.ఆర్ నగర్, భూపాలపల్లి నుండి ఘనపూర్ వరకు బై పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.భూపాలపల్లి పట్టణం వాణిజ్య పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణమని అన్నారు.బొగ్గు,ఇసుక,యాష్ లిఫ్టింగ్ తో భారీ వాణిజ్య వాహనాలు పెరగడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.భద్రత కారణంగా భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఏర్పడుతుందని కావున బై పాస్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీ చెప్పిన పై విషయాలపై సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ నిడిగొండ,చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల,కరుణాపురంలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు సెంట్రల్ లైటింగ్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని దీనికి సంబంధించి వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ని స్థల పరిశీలన చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.సర్వీస్ రోడ్ల ఏర్పాటును పరిశీలించి ప్రతిపాదనలు నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని తెలిపారు.వరంగల్ -ఖమ్మం నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు సైతం నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని వెల్లడించారు.భూపాలపల్లి బైపాస్ రోడ్డు 660కోట్లతో మంజూరు అయి టెండర్ దశలో ఉందని,వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్,ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా హిందీ భాష దినోత్సవం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/మల్కాజిగిరి:**

మల్కాజ్గిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజభాషాధికారి సంతోష్ విచ్చేసి మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14 రాజ్యాంగంలోని 343 ఆర్టికల్ 8 షెడ్యూల్లో హిందీ భాషను కేంద్ర ప్రభుత్వాధికార భాషా గుర్తింపబడింది అని అన్నారు. అప్పటినుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 14 నుండి 15 రోజులపాటు పక్వాడ కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలు పొందుతున్నారని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అలానే హిందీ అధ్యాపకులు డాక్టర్ గోపి మాట్లాడుతూ భారతదేశం సుమారు 80 శాతం ప్రజలు హిందీ భాషను మాట్లాడే అర్థం చేసుకోవడం వల్లకేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చు,అంతర్జాతీయ స్థాయిలో హిందీ ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. హిందీ భాషా జాతీయ సమైక్యత సమగ్రతను చాటి చెప్పే భాష అనే కాదు స్వాతంత్ర సమరయోధుల గొంతుకైన భాష అని చాటిచెప్పారు. భారత పౌరులుగా హిందీ భాషను నేర్చుకోవడం మన కర్తవ్యమని చాటి చెప్పారు. హిందీ భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చోద్దు



**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన ఆర్యవైశ్యులు**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి కమల్ కుమార్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జొన్నల రాజేశ్వరరావు మాట్లాడుతూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఆర్యవైశ్యులను అవమానపరిచినట్టుగా కించపరచినట్టుగా ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నదని వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యధావిధిగా శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉండాలని,సురవరం ప్రతాపరెడ్డి పేరు ఇంకా వేరే పథకానికి పెట్టుకోవాలి. కానీ దాదాపు 40 సంవత్సరాల క్రితం పెట్టిన పేరును తీసేయడం ఎంతవరకు సమంజసం. పొట్టి శ్రీరాములు త్యాగశీలి తెలుగు వారికి ఒక రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తిని ఒకసారి వారి జీవిత చరిత్ర చదివితే తెలుగువారికి చేసిన సేవలు తెలుస్తుందని అమర జీవి స్వాతంత్ర సమరయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త,పజ్జూరి గోపయ్య,జైన రమేష్,బుచ్చిబాబు,గంగిశెట్టి ప్రమోద్,బుక్క రామయ్య,పాలకుర్తి సోమశేఖర్,మాశెట్టి వేణుగోపాల్,తుమ్మలపల్లి సోమేశ్వర్,గజ్జి సోమయ్య,రామిని శివరాజు,కూరెల్లి ఉపేందర్,మార్యాల అశోక్,బెజగం బిక్షపతి,వనమాల శ్రీనివాస్,బెలిదే నరసయ్య,ఎర్రం ప్రసాద్,జోగుపర్తి ఉపేందర్,బెజగం లక్ష్మీనారాయణ,బి శ్రీనివాస్,జైన వెంకటరమణ,బెజగం రాజయ్య తదిరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడిగా గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య మహాసభ ఆదేశాలు మేరకు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజున నామినేషన్ ఉండగా,డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆగిరి వెంకటేష్, ఎన్నికల పర్యవేక్షకులు ఈరుకుల రామకృష్ణ ప్రకటించారు. ఈ ఎన్నికలు జనగామ జిల్లా పూర్వ అధ్యక్షుడు పార్శికమల్ కుమార్ మరియు వారి బృందం చే నిర్వహించబడినది. ఈ కార్యక్రమాలకు జనగామ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,కోశాధికారులు, ఓటర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేష్,కోశాధికారి అయితా బుచ్చిబాబు,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్,మాజీ అధ్యక్షులు మహంకాళి హరిచంద్ర గుప్త,పజ్జూరి గోపయ్య,పోకల లింగయ్య,పజ్జూరి జయహరి,అరుగుల శ్రీనివాస్,గట్టు వెంకన్న,బిజ్జాల నవీన్,శర్విరాల ఉపేందర్,శ్యామ్ శెట్టి రవీందర్,బెజగం బిక్షపతి, పోకల శివకుమార్,గంగిశెట్టి హనుమంతరావు,వంగవీటి అశోక్ కుమార్,పొద్దుటూరు గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కు స్నేహితులు అభిమానులు పూర్వ అధ్యక్షుల బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# అండగా నేనున్నా..

## నియోజకవర్గ ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందిస్తా



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను..ఎవరూ అధైర్యపడొద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు.. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ ఘట్ కేసర్ లోని నీలిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ నియోజకవర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యం జాగ్రత్తగా ఉందా..అంటూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్బంగా వారి క్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యంపై ఆరా తీసి, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడాన్ని ఆయన సేవలను జనగామ నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు

# పెద్దమ్మ గుడి కి నష్టపరిహారం

## ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**శంకరపట్నం,,, సెప్టెంబర్ 24,,(మన సాక్షి గొంతుక)**

మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కపంపెల్లి సత్యనారాయణ కలిసి వినతి పత్రం అందజేశారు,, కొత్తగట్టు గ్రామ సమీపంలో పెద్దమ్మ తల్లి ఆలయం ఉందన్నారు రోడ్డు వెడల్పు లో ఈ ఆలయాన్ని తొలగించడం జరుగుతుందని వారు వివరించారు, పెద్దమ్మ తల్లి గుడికి ఖాళీ స్థలానికి కూడా పెద్ద ఎత్తున నష్టపరిహారం అందించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేలు కోరారు,, తక్కువ నష్టపరిహారం వచ్చే విధంగా నిర్వాహకులు సమాధానం చెబుతూ పట్టించుకోవడం లేదన్నారు, ఈ విషయంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టే నిర్వాహకులతో ముచ్చటించి పెద్ద ఎత్తున నచ్చపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు అనంతరం ఎమ్మెల్యేను సంఘం సభ్యులు సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు

# ఆరోగ్య కేంద్రాన్ని

## పరిశీలించిన వైద్య బృందం సభ్యులు



**శంకరపట్నం,, సెప్టెంబర్ 24,,(మనస్సాక్షి గొంతుక)**



మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం స్టేట్ ఇంటర్ అసోసియేషన్ సభ్యులు వినయ్ సింగ్, జిల్లా క్వాలిటీ మేనేజర్ సాగర్లు పరిశీలించి స్థానిక వైద్యాధికారి గుట్టే అర్జున్ ను అభినందించారు,, నిత్యం ఆరోగ్య కేంద్రానికి రోగులు వచ్చే సంఖ్య,, వైద్య సేవలపై స్థానిక డాక్టర్ను వైద్య బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు,, నిత్యం రోగులకు చేస్తున్న సేవలను గుర్తించి బృందం సభ్యులు డాక్టర్ను అభినందించి, కేంద్ర ఆరోగ్య శాఖ బృందం సభ్యులు వచ్చే విధంగా ప్రత్యేక నివేదిక సమర్పిస్తామని సభ్యులు చెప్పారు, ఆరోగ్య కేంద్రంలోని గదులను పరిశీలించి సిబ్బంది చేస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు

# విద్యుత్తు లైన్లు నిలిపివేయాలని సిఎండికి ఫిర్యాదు

**శంకరపట్నం,, సెప్టెంబర్ 24,,(మనస్సాక్షి గొంతుక)**

శంకరపట్నం,,, మండలంలోని కన్నపూర్ గ్రామం నుండి బీరన్న పల్లె మీదుగా లీడర్ విద్యుత్తు తీగలను సరఫరా చేయకుండా నిలిపివేయాలని సామాజిక ఉద్యమ నేత,, రైతు సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి తో పాటు రైతులు సోమవారం హన్మకొండలోని సీఎం కి ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు,, కన్నపూర్, అర్చన గ్రామ శివారులోని రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు,, ఇందుకు విద్యుత్తు అధికారులు హై లెవెల్ లైవ్ ఇండ్ల మీదుగా ఇలాగే ప్రయత్నం నిలిపివేయాలని వారి డిమాండ్ చేశారు,, గ్రామాలలో సక్రమంగా దారి లేదన్నారు ,, ఇరుకుగా ఉన్న ఈ దారి నుండి నిత్యం అక్రమంగా ఉసికె ట్రాక్టర్లు వెళ్లడం జరుగుతుందన్నారు ఇటీ వల దీంతో అనేక ప్రమాదాలు జరిగినట్లు వారన్నారు,, అధికారులు రైస్ మిల్లు యజమానికి విద్యుత్ సరఫరా చేయుట పై అనేక అనుమానాలు ఉన్నాయి అన్నారు,, గ్రామాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున కరీంనగర్ విద్యుత్తు కార్యాలయాన్ని రైతుల సమక్షంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు